ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాని నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం జపాన్ ప్రతినిధుల సభ స్పీకర్ నుకాగా ఫుకుషిరోతో పాటు జపాన్ పార్లమెంట్, వ్యాపార ప్రముఖుల ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు.
2. నీట్-యూజీ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ కేసులో బీహార్‌లో 13 మంది నిందితులపై సీబీఐ తొలి ఛార్జిషీట్ దాఖలు చేసింది.
3. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శాసనసభలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తారు.
4. 2024 పారిస్ ఒలింపిక్స్ లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, ప్రణయ్, సాత్విక్-చిరాగ్ శెట్టి ఓడిపోయారు.

**PM-JAPANESE DELEGATION :** ప్రధాని నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం జపాన్ ప్రతినిధుల సభ స్పీకర్ నుకాగా ఫుకుషిరోతో పాటు జపాన్ పార్లమెంట్ , వ్యాపార ప్రముఖుల ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. జపాన్ నుండి మరిన్ని పెట్టుబడులు , సాంకేతికత పరిజ్ఞానం- కోసం భార త్ లో చేపట్టిన అనుకూల వ్యాపార వాతావరణం , సంస్కరణలను ప్రధానమంత్రి సమావేశంలో ప్రస్తావించారు. ఈ విషయాల్లో జపాన్ కు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఇరుదేశాల ప్రజల మధ్య సహకారం, పరస్పర ఆసక్తి కల్గిన కీలక రంగాల పై కూడా ఇరువర్గాలు చర్చించాయి . ఈ సందర్భంగా నుకాగా మాట్లాడుతూ... జపాన్ భా ష, సంస్కృతి, పని పద్ధతుల్లో భారతీయులకు శిక్షణ ఇవ్వడంతో సహా వివిధ వ్యాపార విభాగాల్లో శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. **(NSD)**

**BIHAR CBI CHARGESHEET :** నీట్-యూజీ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ కేసులో బీహార్‌లో 13 మంది నిందితులపై సీబీఐ తొలి ఛార్జిషీట్ దాఖలు చేసింది. పేపర్ లీక్ సూత్రధారి మనీష్ ప్రకాష్ , సికిందర్ యద్వెందులతో పాటు మరో 11 మందిపై ఐపీసీ సెక్షన్లు 120-బి, 201, 409, 380, 411, 420, 109 కింద కేసులు నమోదు చేసినట్లు సీబీఐ తెలిపింది. ఈ వ్యవహారంలో మొదట ఈ ఏడాది మేలో పాట్నాలోని శాస్త్రి నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది . ఈ కేసును జూన్ 23న సీబీఐకి బదిలీ చే శారు. సీబీఐ సాక్ష్యాలను సేకరించేందుకు అధునాతన ఫోరెన్సిక్ పద్ధతులు , కృత్రిమ మేధస్సు, సీసీటీవీ ఫుటేజీలు, టవర్ లొకేషన్

అనాలిసిస్, ఇతర సాధనాలను ఉపయోగిం చుకుంది. ఈ కేసులోని ఇతర నిందితులు , అనుమానితులపై సీబీఐ తదుపరి విచారణ కొనసాగిస్తోంది. పలువురు నిందితులు ఇప్పటికే పోలీ స్ కస్టడీలో ఉన్నారు. ఈ నిందితులు, అనుమానితులపై తదుపరి దర్యాప్తు పూర్తయిన తర్వాత, కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేస్తామని సీబీఐ తెలిపింది. ఇప్పటివరకు, ఈ కేసులో 40 మంది నిందితులను కేంద్ర దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. ఇందులో 15 మందిని బీహార్ పోలీసులు అరెస్టు చేశారు . 58 ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు. పరీక్ష తేదీకి ముందు జార్ఖండ్‌లోని హజారీబాగ్ కేంద్రం నుంచి ప్రశ్నపత్రాలు లీక్ అయినట్లు దర్యాప్తులో తేలింది. **(NSD)**

**ED ARRESTED CONGRESS MINISTER :** పంజాబ్‌లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ED) పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ PPCC వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ క్యాబినెట్ మంత్రి భరత్ భూషణ్ అషును టెండర్ కేటాయింపు కుంభకోణంలో అరెస్టు చేసింది. మండీల నుండి ధాన్యం రవాణాకు సంబంధించిన కుంభకోణంలో అతని పాత్ర గురించి ఆయన్ను విచా రించింది. స్కూటర్ల రిజిస్ట్రేషన్ నంబర్లతో కూడిన వాహనాల్లో రవాణా చేసినట్లు గుర్తించింది. నకిలీ బిల్లుల ద్వారా 2 కోట్ల రూపాయలకుపైగా జరిగిన కుంభకోణంలో భరత్ భూషణ్ పాత్ర ఉన్నట్లు రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో ఆరోపించింది. **(NSD)**

**TS CABINET JOB CALENDER:** ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చే యడానికి రాష్ట్ర కేబినెట్ జాబ్ క్యాలెండ ర్ ను ఆమోదించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శాసనసభలో ఈ జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తారు. UPSC తరహాలో ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్‌ను జారీ చేయడం గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన ప్రధాన వాగ్దానాలలో ఒకటి. ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఎప్పుడు జారీ చేయబడతాయో ముందుగానే తెలుసుకునేందుకు, పరీక్ష తేదీలు , రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి , ఖాళీల సంఖ్యను తెలుసుకోవడానికి విద్యార్థులకు ఈ జాబ్ క్యాలెంటర్ సహాయపడుతుంది. నిన్న సాయంత్రం శాసనసభ వాయిదా పడిన తర్వాత రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసు కున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ .. జాబ్ క్యాలెండర్‌కు సంబంధించిన అన్ని వివరాలను అసెంబ్లీలో ఉంచుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వయనాడ్ ఘటనపై మంత్రిమండలి తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మంత్రివర్గం సంతాప తీర్మానాన్ని ఆమోదించింది. అలాగే విపత్తులో నష్టపోయిన వారికి అవసరమైన

సహాయ చర్యలు అందజేస్తామని హామీ ఇచ్చారు.  గౌరవెల్లి ప్రాజెక్టు కింద కుడి    , ఎడమ కాల్వలను పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకోసం సుమారు 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు సవరించిన అంచనాలు సిద్ధం చేసి, అవసరమైన నిధులు కేటాయించాలని నిర్ణయించారు. **(MSL)**

**PREZ GOVERNORS CONFERENCE:** రాష్ట్రపతి భవన్ లో గవర్నర్లతో      ఈరోజు నుంచి ప్రారంభమయ్యే రెండు రోజుల సదస్సుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల గవర్నర్లు హజరవుతారని రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు కూడా ఈ సదస్సుకు హాజరవుతారు.  నీతి ఆయోగ్ సిఈవో తో పాటు ప్రధానమంత్రి కార్యాలయ సీనియర్ అధికారులు, హోం మంత్రి కార్యాలయ అధికారులు సదస్సుకు హాజరవుతారు. కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాల అమలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, ఇతర అభివృద్ధి అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. **(NSD)**

**IRAN ELECTION :** ఇరాన్ 14వ అధ్యక్ష ఎన్నికల తొలి రౌండ్ ఫలితాలను ఇరాన్ రాజ్యాంగ మండలి ధృవీకరించింది. దీని  ప్రకారం అభ్యర్థులు ఇప్పుడు రన్-ఆఫ్ కోసం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించవచ్చు. కౌన్సిల్ ప్రతినిధి హదీ తహన్ నజీఫ్ ఈ ప్రకటన చేశారు. **(NSD)**

**OLYMPICS BADMINTON :** 2024 పారిస్ ఒలింపిక్స్ లో భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు ఓడిపోయింది. చైనాకు చెందిన హీ బింగ్ జియావో చేతిలో 19-21, 14-21 స్కోర్ తో సింధు ఓడిపోయింది. పారిస్ ఒలింపిక్స్ క్వార్టర్ ఫైనల్స్ లో పురుషుల సింగిల్స్ లో లక్ష్య సేన్ 21-12, 21-6 స్కోర్ తో  హెచ్ఎస్ ప్రణయ్‌ను ఓడించాడు.  పారిస్ ఒలింపిక్స్   క్వార్టర్-ఫైనల్స్ లో భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్  - చిరాగ్ శెట్టి, మలేషియా జంట చేతిలో ఓడిపోయింది.  తొలి గేమ్‌ను 21-13తో భారత్ ద్వయం గెలుచుకుంది. కానీ రెండో గేమ్‌ను 14-21 స్కోర్ తో కోల్పోయారు. **(NSD)**

**IMD- WEATHER :** నైరుతి రుతుపవనాలు రాజస్థాన్ , హర్యానా, పంజాబ్, చండీగఢ్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోకి మరింత  పురోగమిస్తున్నాయని ,  నైరుతి రుతుపవనాలు రానున్న రెండు మూడు రోజుల్లో రాజస్థాన్, హర్యానా పంజాబ్‌లోని మిగిలిన ప్రాంతాల్లోకి మరింత విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగైదు రోజులలో వాయువ్య , తూర్పు  ఈశాన్య భారతదేశంలో  రుతుపవనాలు చురుకుగా కద  లుతాయని, గత 24 గంటల్లో  మేఘాలయ, ఉత్తరాఖండ్,

గుజరాత్‌లలోని వివిధ ప్రదేశాలలో అత్యంత భారీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది .

**(NSD)**

**PM-JAPANESE DELEGATION :** Prime Minister Narendra Modi met the speaker of the House of Representatives of Japan Nukaga Fukushiro and his delegation of Japanese Parliament and business leaders last evening. The Prime Minister highlighted the conducive business environment and reforms undertaken in India for more investment and technology from Japan. He assured the government's full support to the visiting delegation for these endeavours. The meeting underscored the robust India-Japan Special Strategic and Global Partnership, highlighting key areas of collaboration and mutual interest with focus on people to people cooperation. It also reiterated the importance of parliamentary exchanges between India and Japan. Mr Nukaga proposed that India and Japan nurture and train the NextGen workforce in different trades, including by conducting training in Japanese language, culture and work practices. He stressed on the role of the private sector also in these endeavours.

**BIHAR CBI CHARGESHEET :** The CBI has filed its first chargesheet against 13 accused in NEET-UG entrance examination paper leak case in Bihar. The agency said, it has filed cases against mastermind of the paper leak scam Manish Prakash, Sikander Yadvendu and 11 others under sections 120-B, 201, 409, 380, 411, 420 and 109 of the IPC. In the NEET-UG paper leak case the Economic Offence Unit (EOU) of Bihar police had busted an organized inter-state gang. Initially the case was registered at Shastri Nagar Police Station in Patna in May this year but was later transferred to the CBI on 23rd June. CBI has utilized advanced forensic techniques, artificial intelligence, CCTV footages, tower location analysis and other tools to gather evidence against the accused. CBI is continuing further investigation against other accused and suspects on other aspects of the case. Several other accused are already in police or judicial custody. The agency has said, as and when further investigation against these accused and suspects is complete, supplementary chargesheet will be filed in designated court. So far, the central investigation agency has arrested 40 accused in this case, including 15 arrested by Bihar Police and conducted searches at 58 locations. In the investigation it was found that the question papers were leaked from Hazaribagh centre in Jharkhand, day before the scheduled date of examination.

**ED ARRESTED CONGRESS MINISTER :** In Punjab the Enforcement Directorate (ED) today arrested working president of Punjab Pradesh Congress Committee PPCC and former cabinet minister Bharat Bhushan Ashu in tender allotment scam earlier exposed by the State Vigilance Bureau. He was summoned for investigation today by ED and questioned about his role in the scam related to transportation of grains from mandis. The state vigilance bureau had found that food grains were transported in vehicles bearing registration numbers of scooters. He was named accused by the bureau and beneficiary of funds over Rs.2 crore were siphoned through fake bills. He was food and supply minister in the Captain Amarinder Singh government.

**TS CABINET JOB CALENDER:** The Telangana state Cabinet has approved the 'job calendar' for issuing job recruitment notifications this year to fill vacancies in government departments. Chief Minister A. Revanth Reddy will release the job calendar in the Legislative Assembly later today. Issuing a job calendar every year on the lines of the UPSC was one of the major poll-promises made by the Congress during the Assembly elections last year. This will help students know in advance when job notifications will be issued and keep track of the exam dates, completion of the recruitment process and the number of vacancies. The Cabinet meeting, chaired by Revanth Reddy has been held in the premises of Legislative Assembly after the House was adjourned for the day last evening. The Cabinet discussed a wide range of issues and took important decisions. Briefing the media later, I

and PR minister P. Srinivas Reddy said that all the details pertaining to the job calendar will be placed in the Assembly. The Cabinet expressed deep sorrow at the heavy toll in the devastating landslides in Wayanad. The Cabinet passed a condolence resolution extending sympathies to the bereaved families. It also pledged to provide necessary relief measures for those affected by the calamity. The Cabinet approved completion of the right and left canals under the Gouravelli project. It was decided to prepare revised estimates and allocate necessary funds for the acquisition of approximately 2,000 acres of land for the purpose.

**PREZ- GOVERNORS CONFERENCE:** President Droupadi Murmu will preside over a two-day Conference of Governors at Rashtrapati Bhavan commencing from today. This is the first Conference of Governors to be presided over by the President. Governors of all States will attend the Conference. Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, and Several Union Ministers including Amit Shah, Dharmendra Pradhan, Shivraj Singh Chouhan, Ashwini Vaishnaw and Dr Mansukh Mandaviya will also attend the conference. The vice chairman and CEO of NITI Aayog and other senior officials from the PMO, and Cabinet Secretariat in the Home Affairs Ministry will also participate. Our correspondent reports that the agenda of the Conference includes the implementation of three criminal laws, reforms in higher education and accreditation of universities, and the development of focus areas. Several other important issues including the role of Governors in campaigns and better coordination between various central agencies in the state will also be discussed.

**IRAN ELECTION :** Iran's Constitutional Council has validated the first round's results of the country's 14th presidential election. It means candidates could now begin electoral campaigns for the run-off. The announcement was made by Hadi Tahan Nazif, spokesman for the council, an institution that oversees the process and results of elections.

**OLYMPICS BADMINTON :** PV Sindhu lost 19-21, 14-21 against China's He Bing Jiao in the last 16 at the Paris Olympics. The match saw the two-time Olympic medallist face the Chinese shuttler in a rematch of her Tokyo Olympics bronze-medal match. While Sindhu had won the bronze at Tokyo by beating Bing Jiao, she was defeated in straight games today. Meanwhile, in other encounters involving Indian shuttlers, Lakshya Sen has defeated compatriot HS Prannoy 21-12, 21-6 in their men's singles clash to breeze into the quarter-finals of the Paris Olympics. One of India's most promising bets for a medal at the Paris Olympics, the Indian men's doubles pairing of Satwiksairaj Rankireddy and Chirag Shetty, were eliminated by the formidable Malaysian pair of Aaron Chia and Soh Wooi Yik in the quarter-finals. The Indian duo had won the first game 21-13. But they were forced into a decider after losing the second game 14-21. The final game saw them lose 16-21 after a hard-fought battle.

**IMD- WEATHER :** Southwest monsoon has further advanced into some more parts of Rajasthan, Haryana, Punjab and entire Chandigarh. Indian Meteorological Department said conditions are favourable for further advance of southwest Monsoon into remaining parts of Rajasthan, Haryana and Punjab during next two to three days. Active monsoon condition is very likely over Northwest, East and Northeast India during next four to five days. In the last 24 hours, heavy to very heavy rainfall with extremely heavy falls occurred at isolated places over Meghalaya, Uttarakhand, and Gujarat. Heavy to very heavy rainfall occurred at isolated places over Haryana, Tamil Nadu, Odisha, West Bengal and Sikkim, Tripura, and Assam. Heavy rainfall also occurred at isolated places over Rajasthan, Uttar Pradesh, Chhattisgarh, Konkan and Goa, Maharashtra, Madhya Pradesh, Bihar, Kerala, Karnataka, and Arunachal Pradesh.